# కర్నూలు | నంద్యాల వార్త

20 మార్చి , 2025 గురువారం పేజీలు 4


## సీఎం చంద్రబాబు నాయకత్వం వల్లే ఆశోక్ లేలాండ్ ప్రారంభమైంది.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ..

**: ఆశోక్ లేలాండ్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్**

**కర్నూల్ హాస్పిటల్ మార్చ్ 19 ప్రభాతవార్త :**
చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడం వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పుంజుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో ఆశోక్ లేలాండ్ ప్లాంట్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆశోక్ లేలాండ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా తొలి విడతలో 600 మందికి, రెండో విడతలో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75 ఎకరాల్లో ఈ ప్లాంట్ విస్తరించి ఉందన్నారు. ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బస్సులకు బాడీ బిల్డింగ్ చేస్తారని చెప్పారు.

## ప్రశాంత వాతావరణంలో.. పదవతరగతి పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు విద్య, మార్చి 19, ప్రభాతవార్తః**
జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. బుధవారం నగరంలోని రాజా నగర్‌లో గల బిషప్ సెంట్‌జోషప్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ గౌతమి నగర్‌లోని గుడ్‌షఫర్డ్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ కేంద్రాలోల ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పదవతరగతి పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. జిల్లాలో మార్చి 17 నుండి ప్రారంభమైన పరీక్షల కోసం 172 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 172 పరీక్షా కేంద్రాల్లో 40,776 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. 208 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరుః జిల్లా వ్యాప్తంగా బుధవారం 208 మంది రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేట్ 11 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. 172 కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు జరగలేదని మిగతా పరీక్షలు కూడ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్‌పాల్‌ను అదేశించారు.

## విగ్రహాలు ధ్వంసం చేయడం.. అనాగరిక చర్య

**- పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలి**
**- వైసీపీ నేతలు ఎస్వీ మోహన్‌రెడ్డి,కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,సాయిప్రసాద్‌రెడ్డిలు డిమాండ్**

**కోడుమూరు,మార్చి 19, ప్రభాతవార్త ః** ప్రజలకు అభివృద్ధి చేయాలని కూటమి పార్టీకి అధికారమిస్తే ఆచరణలో ఆ ప్రభుత్వం తీరంతా కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతూ రాష్ట్రంలో వైస్సార్ విగ్రహాలను ధ్వంసం చేయడం అనాగరిక చర్యలకు పాల్పడుతోందని వీటిని తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా వైసీపీ నేతలు ఎస్వీ మోహన్‌రెడ్డి,కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,ఆదోని మాజీ సభ్యులు సాయి ప్రతాపరెడ్డిలు అన్నారు. కోడుమూరులో వైస్సార్ విగ్రహంకు నిప్పుపెట్టిన సంఘటనపై బుధవారం జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి వైసీపీ శ్రేణులంతా భారీగా కోడుమూరుకు తరలొచ్చారు. ఈ సందర్భంగా నేతలు విగ్రహంకు నిప్పుపెట్టిన సంఘటనను పరిశీలించారు. అనంతరం వారంతా మీడియా ముందుకొచ్చారు. ఇది వరకు ఇలాంటి సంఘటనలు ఏనాడు జరుగలేదని, ప్రశాంతంగా ఉన్న కోడుమూరు నియోజకవర్గంలో నేడు జరిగిన చర్య దుర్మార్గపు చర్యగా ఉందన్నారు. ఈ సంఘటనపై తక్షణమే స్థానిక పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని, విచారణపై పోలీసులు చర్యలు తీసుకోక పోతే తామే విచారణ చేసి ఈ దుశ్చర్యకు పాల్పడిన వారి భరతం పడతామని కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. గాలివాటంతో అధికారం వస్తే ఈ గెలుపు తమ వల్లే వచ్చిందనే భ్రమలో ఇక్కడి నాయకులు,కార్యకర్తలు బావించుకోవడం సరికాదనా ్నరు. ప్రశాంతంగా ఉన్న కోడుమూరులో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారెవ్వరో, ఇలాంటి సంఘటనలు ఎందుకు చేస్తూన్నారో అంతా తనకు తెలుసన్నారు. ఇలాంటి బెదిరింపు రాజకీయాలు చేయాలనుకోవడం చూస్తే రాబోయే కాలంలో మళ్లీ కూటమి పాలన వస్తుందని అనుకుంటున్నారని, వచ్చేది జగనన్న పాలనేనని, బెదిరింపు రాజకీయాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితిలో వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రజలకు అభివృద్ధి చేయాలని కూటమి పార్టీకి అధికారమిస్తే నేడు కూటమి పార్టీ ఆ దిశగా పాలన అందించలేక పోయిందని జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ.మోహన్‌రెడ్డి ఆరోపించారు. గత తొమ్మిది నెలలల్లో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు పర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కూటమి పాలన గాడి తప్పడంతో దీనిని పక్కదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు,రెడ్ బుక్,ఫేస్‌బుక్ రాజకీయాలు, అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైస్సార్ విగ్రహాలను ధ్వంసం చేయడం వంటి పనులకు పూనుకోవడం అనాగరిక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు గ్రామాలల్లో ఘర్షణలకు దారితీసే ఉన్నాయన్నారు. విగ్రహాలను ధ్వంసం చేసిన మాత్రాన ప్రజల మదిలో చెదరని ముద్ర వేసుకున్న ఆ మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానాన్ని తుడపలేరన్నారు. ఈ సంస్కృతిని ఇక నైనా మానుకొని ప్రజలకిచ్చిన హామీలను వెంటనే పరిష్కరించండి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎం.ప్రభాకర్, తెర్నకల్‌సురేంద్రరెడ్డి,బరుసు రఘునాథ్‌రెడ్డి,బి.క్రిష్ణారెడ్డి,బి.రమేష్‌నాయుడు,ప్రవీణ్‌కుమార్, రవికుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్‌రెడ్డి,సుబ్బారావు, రవిశంకర్, జగదీష్, లింగమయ్య,వెంకటేశ్వర్లు, ఈరన్న, హనుమంతు, మాసుం,సిరిగిరి మద్ది,మాదులు, లింగమూర్తి, శివరాముడు,వీరన్న,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో ఈత కొట్టెందుకు వెళ్లి యువకుడు మృతి

**కొత్తపల్లె, మార్చి 19, ప్రభాతవార్తః**
సంగమేశ్వర గర్భాలయ సమీపంలో కృష్ణానదిలో ఈత కొట్టెందుకు ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ కేశవ తెలిపిన వివరాల ప్రకారం జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామానికి సందీప్‌కుమార్ (23) తమ పక్క గ్రామమైన తంగడంచెకుచెందిన స్నేహితుడు శివకుమార్‌తో సంగమేశ్వరదర్శనానికి వెళ్లారు. ముందుగా కృష్ణానదిలో స్నానం చేసి సంగమేశ్వరుని దర్శించుకోవాలను కున్నారు.ముందుగా ఇద్దరు కలిసి కృష్ణానదిలో దిగి సెల్‌ఫోన్‌లో ఫోటోలు విడియో తీసుకున్నారు. అనంతరం శివ కుమార్ మొబైల్ పైన పెట్టెందుకు ఒడ్డుకు వచ్చారు. ఒడ్డుకు వచ్చి వెనుకకు తిరిగేసరికి సందీప్‌కుమార్ నీటిలో మునిగి కనబడకుండా పోయాడు. కేకలు వేసే సరికి పక్కనున్న మత స్యకారులు వచ్చిన నీటిలో మునిగి స్థంభానికి అంటుకొని వున్న సందీప్‌కుమార్‌ను బయటకు తీశారు. అప్పటికే సందీప్‌కుమార్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ ఉమా రాణి, ఎస్ఐ కేశవ, విఆర్వో వేణు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు బాబాయి అయిన పోతురాజు బుజ్జన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకున్నా మని ఎస్ఐ కేశవ వెల్లడించారు.

## ఈతకు వెళ్లి బావిలో బాలుడు మృతి

**చిప్పగిరి, మార్చి, 19, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన చిప్పగిరిలోని సచివాలయం పక్కన పెద్ద బావిలో ఈతకు వెళ్లిన యువకుడు సుభాష్ (14) మృతి బుధవారం చెందాడు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఈతకు వెళ్లిన బాలుడు బావి లో మునిగి పోయాడు. సాయంత్రానికి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు ఆందోళన చెందుతూ, బావి దగ్గరికి వెళ్లి పరిశీలించగా బావి దగ్గర దుస్తులు ఉండడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, ఫైర్ సిబ్బంది గాలింపు చేపట్టారు. చిప్పగిరి గ్రామానికి చెందిన రోషప్ప గారి నాగవేణి, సత్యన్న దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ప్రథమ కుమారుడు సుభాష్ ఈతకు వెళ్లి మృతితో చిప్పగిరి లో విషాదం నెలకుంది. సంఘటన స్థలాన్ని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, సి ఐ రవి శంకర్ రెడ్డి, ఎస్సైసతీష్ కుమార్ పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని గుంతకల్ ప్రభుత్వం ఆసుపత్రి కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## కన్నుల పండువగా.. పల్లెదొడ్డి బోనాల ఊరేగింపు..!

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పల్లెదొడ్డి బోనాలు**
**- తరలివచ్చిన భక్తజనం**
**- సీఐ వంశీనాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు**

**దేవనకొండ, మార్చి19, ప్రభాతవార్త;**
మండలంలోని గద్దెరాళ్ల మారెమ్మవ్వ దేవర ఉత్సవాలు బుధవారం కన్నుల పండువగా జరిగాయి. తెల్లవారుజామున అమ్మవారికి దున్నపోతును బలిచ్చారు. గ్రామానికి చెందిన తలారి వంశస్థుల ఇంటిలో నుంచి దేవత విగ్రహాల ఆభరణాలను తీసుకెళ్లి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాల్లో నైవేద్యాన్ని సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో పల్లెదొడ్డి బోనాల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. ఆ గ్రామానికి చెందిన 295 మంది మహిళలు వరుసక్రమంలో నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు వాయిద్యాలతో పొట్టేళ్ల సందడితో పిల్లలు, పెద్దలు నడిచి వచ్చిన దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఉత్సవాలను తిలకించడానికి తెలుగు రాష్ట్రాల నుంచే గాక మహారాష్ట్ర, చెన్నై, కర్ణాటక ప్రాంతాల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తాదులు హాజరయ్యారు. ఉత్సవాల్లో ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, దేవనకొండ మండల మాజీ జెడ్పీటీసీ కోట్ల హరిచక్రపాణిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశశరు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవనకొండ సీఐ వంశీనాథ్ ఆధ్వర్యంలో ఆరుగురు ఎస్ఐలు, 12 మంది సీఐలు, 200 మంది పోలీసులు, క్రైమ్ పార్టీ, హోంగార్డులు బందోబస్తులో పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు భద్రతా ప్రమాణాలు పాటించండి

**- మాక్‌డ్రిల్‌లో సంబంధిత అధికారులు పాల్గొనండి**
**- జాయింటు కలెక్టరు విష్ణుచరణ్**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా జాయింటుకలెక్టరు విష్ణుచరణ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిక్ క్రైసిస్ గ్రూపు సమావేశాన్ని జెసి నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ 1986పర్యావరణ పరిరక్షణచట్టం ప్రకారం భద్రతా నియమాలను పాటించాలన్నారను. అనుకోని ప్రమాదాలు సంభవించినపుడు ఎదుర్కోవడానికి భద్రతాప్రమాణాలు పాటించాలని యాజమాన్యాలకు సూచించారు. పరిశ్రమల్లో మాక్‌డ్రిల్ నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలనా ్నరు. పరిశ్రమల్లో ఏవైనా లోపాలు ఉంటే ప్రమాదాన్ని అక్కడే నివారించి వ్యాపించకుండ చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో ఎలాంటి రసాయనాలు తయారుచేస్తారనేది వైద్యసిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవించినపుడు ఆటోఅలారం, వర్క్‌పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలనా ్నరు. ప్రమాదం జరిగినపుడు నష్టాన్ని భర్తీచేయలేమని, ముందు జాగ్రత్త చర్యలుతీసుకోవడమే మంచిదని జెసి సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్, పరిశ్రమలశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విపత్తునిర్వహణ అగ్నిమాపక అధికారి జి.బాలరాజు, ఎస్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకరరెడ్డి, సంబంధితశాఖల అధికారులు పాల్గొనా ్నరు.

## డి.సీఎం పవన్ కళ్యాణ్.. పర్యటన..!

**: ఈ నెల 22న పూడిచర్లలో ఫార్మ్ పాండ్ కు భూమిపూజ**
**: ఏర్పాట్లపై.. కలెక్టర్ రంజిత్ బాషా టెలికాన్ఫెరెన్స్**

**కర్నూలు, మార్చి 19, ప్రభాతవార్త :**
ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లాకు రానున్నారని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలలో డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రాబోయే జూన్ లోపు రెండు లక్షల ఫార్మ్ పాండ్స్ లను పూర్తి చేయాలన్న లక్ష్యంతో నిర్మిస్తున్న సందర్భంగా కర్నూలు జిల్లాలో డిప్యూటీ సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని, ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 8500 ఫార్మ్ పాండ్స్ నిర్మించడం జరుగుతోందని, ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామ పరిధిలో ఫార్మ్ పాండ్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూమిపూజ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.. తొలుత ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకొని అనంతరం, పూడి చెర్ల లో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేస్తారని, తదుపరి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి ఓవరాల్ ఇన్చార్జ్ గా కర్నూలు ఆర్డీవో ఉంటారని కలెక్టర్ తెలిపారు.. బందోబస్తు, స్టేజ్ అరేంజ్మెంట్స్, బ్యారికేడింగ్, బహిరంగ సభ ప్రాంతంలో పారిశుధ్య ఏర్పాట్లు, సౌండ్ సిస్టమ్,శిలా ఫలకం, బ్యాక్ డ్రాప్, తాగునీటి సరఫరా తదితర ఏర్పాట్లన్నీ గురువారం సాయంత్రానికి ఒక కొలిక్కి రావాలని, శుక్రవారం సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ కర్నూలు ఆర్ డి ఓ,జడ్పీ సీఈవో, పిడి డ్వామా, ఎస్ ఈ ఆర్ అండ్ బి,పిడి డిఆర్డిఏ, పిడి మెప్మా, డిఎస్పీ, జడ్పీ సీఈవో, ఎస్ ఈ ఆర్డబ్ల్యుఎస్,ఓర్వకల్లు తహసిల్దార్, ఎంపీడీవో లను ఆదేశించారు.. ఈ అధికారులు అందరూ బుధవారం సాయంత్రం పూడిచెర్ల గ్రామానికి వెళ్ళి ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..

## ఆదర్శ పాఠశాలలు.. పిలుస్తున్నాయి..!

**- కార్పొరేట్‌కు దీటుగా 'ఆదర్శ' బోధన..**
**- గ్రామీణ విద్యార్థులకు వరం..మోడల్ స్కూళ్లు..**
**- 6వ తరగతిలో ప్రవేశానికి ఆహ్వానం..**
**- ఈ నెల మార్చి 31 వరకు దరఖాస్తుల స్వీకరణ..**
**- ఏప్రిల్ 20వ తేదిన ప్రవేశ పరీక్ష..**

**కార్పొరేట్ నమూనాలో అన్ని వసతులు, హంగులతో ఏర్పాటైన మోడల్ స్కూళ్ల(ఆదర్శ పాఠశాలల)కు ఆదరణ పెరుగుతోంది.. ప్రస్తుతం ప్రైవేట్‌పాఠశాలలకు దీటుగా సత్ఫలితాలు సాధిస్తున్నాయి.. ఈ పాఠశాలలు సీబిఎస్‌ఈకి అనుబంధంగా ఉన్నాయి.. 2025-26 విద్యా సంవత్సరానికిసంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు ఫిబ్రవరి 21వ తేదినే నోటిఫికేషన్ విడుదలైంది.. మార్చి 31వ తేదితో దరఖాస్తు గడువు ముగియనుంది..నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులు, యూపీఐ ద్వారా ఆన్‌లైన్‌లో పరీక్షా రుసుమును చెల్లించేందుకు అవకాశం కల్పించారు..**

**కోసిగి, మార్చి 19, ప్రభాతవార్త**
ఓసీ, బీసీవిద్యార్థులకు రూ.150లు, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.75లు ప్రకారం పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.. పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లోనేదరఖాస్తుతో సమర్పించాల్సి ఉంటుం దని అధికారులు తెలుపుతున్నారు..ఇక 6వ తరగతిలో ప్రవేశానికి గత ఏడాది మాదిరిగానే పరీక్ష నిర్వహించనున్నా ్నరు..దరఖాస్తు చేసుకున్న మోడల్ స్కూల్‌లోనే ఏప్రిల్ 20వ తేదిన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షజరగనుంది. మెరిట్ లిస్ట్ ఆధారంగా రోస్టర్ పద్ధతిలో సీట్లను కేటాయించడం జరుగుతోంది.. ఏప్రిల్ 27న మెరిట్ లిస్ట్, అదే రోజున ఎంపికజాబితను సైతం వెల్లడిస్తారు.. ఏప్రిల్ 30న సర్టిఫికేట్ల పరిశీలనతో పాటు కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు. ముఖ్యంగా ప్రవేశ పరీక్షలోవచ్చిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం సీట్లు కేటాయిస్తారు.. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి..

**అర్హతలు ఇవే:** 2023-24, 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5 తరగతులు చదివిన వారై ఉండాలి. ఓసీ, బీసీలకు చెందిన వారు 01-09-2013 నుంచి 31-08-2015 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే 01-09-2011 నుంచి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి.. ఒక్కొ పాఠశాలలో ఆరో తరగతికి గతంలో 80 సీట్లు మాత్రమే కేటాయించే వారు.. విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్ మేరకు అప్పటిప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ అధికారులు మరో 10 సీట ్లకు పెంచారు.. ఇందుకు పోటీ కూడా ఎక్కువగా ఉండబోతోంది.. ఒక్కొ సీటుకు 5నుంచి 10 మంది విద్యార్థులు పోటీ పడే అవకాశాలు ఉన్నాయి.. ప్రవేశ పరీక్షల్లో ్ చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుంది..జిల్లాలో ప్రస్తుతం ఆదర్శ పాఠశాల లేని మండలాల్లోని విద్యార్థులు సమీప మండలాల ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చు..స్వంత మండల విద్యార్థులు లేని పక్షంలో మాత్రమే పక్క మండలాల విద్యార్థులను ఎంపిక చేస్తారు..

**రిజర్వేషన్ల తీరు:** ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 29 శాతం ఇందులో 7 శాతం బీసీ-ఏలకు, 10 శాతం బీసీ-బి, ఒక్క శాతం బీసీ-సిలకు, 7 శాతం బీసీ-డిలకు, మిగిలిన 4 శాతం బీసీ-ఈలకు కేటాయింపులు ఉంటాయి.. ఇక దివ్యాంగులకు 3 శాతం, బాలికలకు 33.33 శాతం సీట్లను కెటాయించారు. నిర్దేశించిన విభాగాల్లో అభ్యర్థులు లేకపోతే ఇతర గ్రూపుల నుంచి భర్తీ చేస్తారు. 50 శాతం సీట్లు ఇతర కులాలకు నిర్దేశించారు.

**ఇంటర్ వరకు నాణ్యమైన ఉచిత విద్య: సమీరారెడ్డి, ప్రిన్సిపల్, ఏపిమోడల్ స్కూల్, కోసిగి..**
పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది.. దీంతో 6వ తరగతి నుండి ఇంటర్ వరకునాణ్యమైన విద్యను ఉచితంగా అందించడం జరుగుతుంది.. నూతన భవనాలు, విశాలమైన తరగతి గదులు, మెరుగైన సౌకర్యాలు ఉండడంతో ఈపాఠశాలల్లో ఒక్కసారి సీటు దక్కితే ఇంటర్మీడియెట్ పూర్తి అయ్యే వరకు చదువుకోవచ్చు.. ఆంగ్ల మాధ్యమంలో చదువు కోవాలనే తపన ఉండేగ్రామీణ విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు వరంగా చెప్పవచ్చు.. విద్యార్థులు కష్టపడి చదువుకుని ప్రతిభ కనపరిస్తే సీటు దక్కుతుంది..

## వార్తా ప్రభావం
## రేషన్ పంపిణీలో కోతలు విధిస్తే చర్యలు

**- డీలర్లను హెచ్చరించిన ఆర్ఐ రమేష్**
**- వార్తా కథనానికి స్పందించిన రెవెన్యూశాఖ అధికారులు**

**హాలహర్వి, మార్చి19, ప్రభాతవార్త;** పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో కోతలు విధిస్తే చర్యలు తప్పవని ఆర్ఐ రమేష్ హెచ్చరించారు. బుధవారం వార్తా దినపత్రికలో పేదల బియ్యం డీలర్ల భోజన్యం అనే వార్తా కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన ఆర్ఐ రమేష్ విరుపాపురం, బిలేహాల్, సిద్ధాపురం, నిట్రవట్టి గ్రామాల్లో చౌకదుకాణాలను తనిఖీ చేశారు. కీ రిజిస్టర్, సరుకుల నిల్వ తదితర రికార్డులను పరిశీలించారు. నిట్రవట్టిలో తిమ్మప్పది ఎలాంటి ప్రమేయం లేదని ఆయన తెలిపారు. డీలర్లు రేషన్ పంపిణీలో కోతలు విధిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో చౌక దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. రేషన్ పంపిణీలో అవినీతి అక్రమాలకు పాల్పడితే డీలర్లను తొలగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు.

## డిఎస్‌పి సార్.. మీరేమాకు న్యాయం చేయాలి

**- కిడ్నాప్ అయిన బాలిక తల్లిదండ్రుల ఆవేదన**

**మంత్రాలయం,మార్చి 19, ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు డిఎస్‌పి సార్ మీరేమాకు న్యాయం చేయాలని మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామానికి చెందిన కిడ్నాప్ అయిన బాలిక తల్లి దండ్రులు జయరాం, కృష్ణవేణిలు అన్నారు.బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ గతరెండు రోజులక్రితం మా కుమార్తె పత్తికొండలో చదువుతున్న సమయంలో మా గ్రామానికి చెందిన భీంసేన్ అనే యువకుడు,మిగతా తమ స్నేహితులతోకలిసి మా కుమార్తెను కిడ్నాప్ చేశారన్నారు.ఈ విషయం తెలుసుకొని మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.అయితే మంత్రాలయం పోలీసులు మాత్రం భీంసేన్ అనే యువకుడిపై మాత్రమే కేసు నమోదుచేసి వీరికి సహకరించిన వారిపై కేసు నమోదు చేయలేదన్నారు.ఇదేమిసార్ అని పోలీసులను అడిగితే రేపటికల్లా మీ అమ్మాయిని మీకు అప్పగిస్తామని చెప్పినట్లు వెల్లడించారు. మంత్రాలయం పోలీసులు మాకు నా ్యయం చేయకుండా యువకుడి కుటుంబానికి న్యాయం చేశారన్నారు.కావున మామీద దయవుంచి మా కుమార్తె మైనర్ అయినందున మా కుమార్తెను కిడ్నాప్ చేసిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదుచేసి,వీరికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

# నిస్వార్థ సేవకుడు... ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రార్ అబ్దుల్ కరీం...!

- : అనాథ ఆశ్రమాలను దత్తత తీసుకొని ఎన్నో సేవలు
- : తల్లిదండ్రులు లేని విద్యార్థిని చదువుకు ప్రోత్సాహం
- : మానవత్వం చాటుకునే విదంగా సేవకుడు
- : 10 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు
- : జూనియర్ అసిస్టేంట్ నుంచి సబ్ రిజిస్ట్రార్ అధికారిగా విధులు

**ఆత్మకూరు,మార్చి19,ప్రభాతవార్త:** మంచితనంలో సేవగుణం.. మానత్వం చాటుకునే విదంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తల్లిదండ్రులు లేని ఆనాథ పిల్లలకు అండగా నిలచి పది సంవత్సరాల నుంచి ఆనాథ ఆశ్రమాలను దత్తతకు తీసుకోని మానవత్వంతో సేవగుణం ఉన్న అధికారిగా ఉంటూ నిస్వార్థ సేవకుడిగా ప్రజలో మారుపేరు అని నిరూపించుకున్నారు. ఎన్నో ఆస్థులు ఉన్న అంతస్తులు ఉన్న ఈ రోజులో రూపాయాల సహాయం చేసేందుకు ఎంతో మంది అధికారులను మనం చూసే ఉంటాం. పండుగ వచ్చిన ఇంట్లో శుభకార్యక్రమాలు జన్మదిన వేడుకలు వచ్చిన స్నేహితుల కుటుంబాలలో ఏ క్షణం చిన్న కార్యక్రమం జరిగిన ముందుగా ఆనాథ ఆశ్రమాల దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులు లేని పిల్లలతో కలసి సహబంతి బోజనం చేసే సేవకుడు... ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ అధికారి అబ్దుల్‌కలాం చేసే సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.. ప్రజల చిరస్తులను భద్రపరిచి విధి నిర్వహణలో ఎవరికి తలవంచకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలనే లక్ష్య సాధనతో ముందుకు వెళ్తూన్నారు. ఈ నేపథ్యంలోనే కుటుంబాని సరదిద్దుకోని ప్రజలకు సేవకుడిగా ఉంటూ తల్లిదండ్రులు లేని చిన్నపిల్లలకు వృద్ధులకు వృద్ధాప్యంలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందిస్తూ మానవత్వం చాటుకునే విదంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన వెంటనే పర్యావరణం పరిశుభ్రత అంటూ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలం మిని పార్కును తలపించే విదంగా అభివృద్ధి చేసి తోటి ఉదో్యగులకు ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఏ లోటు లేకుండా తమ పిల్లలుగా బావించి ఆనాథ ఆశ్రమాలలో ఉండే చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించి వారికి కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారు. 2015 సంవత్సరంలో జూనియర్ అసిస్టేంట్ ఉదో్యగం నుంచి సబ్ రిజిస్ట్రార్ అధికారిగా పదోన్నతి పొంది దాదాపుగా పది సంవత్సరాల నుంచి మూడు ఆనాథ ఆశ్రమాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఆయన ఆత్మకూరు పట్టణంలో విధులు నిర్వహించిన్నప్పటికి కర్నూలులో నివాసం ఉంటూ కీర్తన చిన్నపిల్లల ఆనాథ ఆశ్రమంతో పాటు కృపా ఆనాథ వృద్ధుల ఆశ్రమం, అమ్మ ఆనాథ ఆశ్రమాలను దత్తత తీసుకోని ప్రతినెలకు కావాల్సిన నిత్యావసర సరుకులు సరఫరా చేస్తూ అందరికి సేవకుడిగా నిలచారు.

**తల్లిదండ్రులు లేని ఇంటర్ విద్యార్థిని తులసిమణికి చదువులో ప్రోత్సాహం...** తల్లితండ్రి లేని ఆనాథ ఇంటర్ విద్యార్థినీ తులసిమణి అనే బాలికకు తమచదువు పూర్తి అయ్యేంత వరకు ప్రోత్సాహం అందించి మంచి విద్యను అభ్యశించి ఉన్నత బావితరాలలో మంచి స్థానం కల్పించాలనే ఆశయంతో ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ అధికారి అబ్దుల్‌కరీం చదువుకు అండగా నిలిచారు. ఎంతో మంది తల్లిదండ్రులను కోల్పోయి చదువుకు దూరంగా ఉన్న విద్యార్థినీల భవిష్యత్‌లను తీర్చిదిద్దాలంటే ఇలాంటి మానవత్వం ఉన్న మహానీయులు ముందుకు వస్తే పిల్లల భవిష్యత్‌ను తీర్చి దిద్దినవారు అవుతారు. చదువును ప్రోత్సాహిస్తూ సేవా కార్యక్రమాలు చేస్తూ తోటి ఉదో్యగులకు ఆదర్శంగా నిలచి మరోసారి మానవత్వం చాటుకోని నిస్వార్థ సేవకుడిగా ఆత్మకూరు సబ్ రిజి స్ట్రార్ అధికారి అబ్దుల్‌కరీం నిలిచారని ప్రజలు ప్రశంసలతో అభినందిస్తున్నారు.

## మీటేతాండాలో మాతోట-కిసాన్ మేళా

**తుగ్గలి, మార్చి 19,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మీటేతాండా గ్రామ సమీపంలోని వజ్రాలసుంకులమ్మ దేవాలయం వద్ద నాబార్డు వారి నిధులతో ఆపార్ట్ సంస్థ కర్నూలు వారి ఆధ్వర్యంలో ట్రైబల్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు నందు రైతులకు కిసాన్ మేళా బుధవారం నిర్వహించారు. మండలంలోని గిరిజన గ్రామాలలో నాబార్డు నిధులతో ఆపార్ట్ వారి సహాకారంతో పండ్ల తోటలు పెంపకము చేపట్టడం జరుగుతుందని అందులో భఘూగంగా కిసాన్-మేళా కార్యక్రమం అని నాబార్డు ఏ.జి.యం.ఎం.సుబ్బారెడ్డి, కె.వి.కె.బనవాసి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్.రాఘవేంద్రచౌదరి,మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్, మండల ఉద్యన వనశాఖ ఎక్స్‌టెన్స్‌న్ అధికారి శ్రీనువాసులు,ఆపార్ట్ ఎఫ్జీవో సి.ఈ.ఓ.జి.తిరుపతిరెడ్డి పండ్ల తోటల పెంపకంపై రైతులకు ఈ వేసవిలో మొక్కలకు తీసుకోవలసిన తగిన జాగ్రత్తలు, పిచికారి చేయవలసిన ద్రావణం గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులతో వ్యవసాయ, వ్యవసాయ అనుభంధ రంగాలలో చేపట్ట వలసిన మెలుకవలు గురించి సుధీర్ఘంగా చర్చించారు. కిసాన్ మేళాలో గ్రోమోర్ ఎ.జి.యం. రైతులకు తమ ప్రాజెక్టులను తెలిపారు. అధిక సాంద్రత పద్ధతి ద్వారా పత్తిని సాగు చేయు విధానం గురించి విత్తన ఎంపిక రకముల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాల నుండి వచ్చిన రైతులు, మహిళలు ఆపార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల కుల వర్గీకరణ నెరవేర్చిన చంద్రబాబు

**తుగ్గలి,మార్చి 19,ప్రభాతవార్త:** స్వాతంత్రం వచ్చినప్పటి నుండి షెడ్యూల్డ్ కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల వర్గీకరణ లేకపోవడంతో మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వర్గీకరణ లేక పోవడంతో విద్య,ఉద్యోగ ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుబాటుతనానికి గురి కావడం జరిగిందన్నారు. మూడు దశాబ్దాల కల షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, అదే సమయంలో నేడు మరల సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర యూనిట్‌గా చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటిబ్రహ్మయ్య నాయకత్వంలో డిమాండ్ చేయగా స్పంధించిన చంద్రబాబునాయుడుకు ఏకసభ్య కమీషన్ రాజీవ్‌రంజన్‌మిశ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

**-వ్యవసాయ యాంత్రీకరణ సద్వినియోగం చేసుకోండి -ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, మార్చి 19,ప్రభాతవార్త:** వెలుగోడు మండలం వేల్పనూరు రేగడగూడరు గ్రామాల్లో వ్యవసాయ అదకారి పవన్‌కుమార్ ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగం రోజు రోజుకు ఎక్కువ అవుతున్నందువద్ద ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా రైతులు వ్యసాయ అధికారులు చెప్పె సూచనలుపాటిస్తు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతు మొగ్గుచూపాలని ఏవో తెలిపారు. అదేవిధంగా సొంత భూమి కలిగిన రైతు రైతు విశిష్ట గుర్తింపు కార్డు కొరకు రైతు సేవాకేంద్రాలకు వెళ్లి నమోదుచేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు తైవాన్‌స్పేయర్లు, రోటవేటరు తదితర యాంత్రీకరణ పనిముట్లు 50 శాతం సబ్సిడితో అందించనున్నట్లు రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు. మండలంలో జొన్న, మొక్కజొన్న దిగుబడులు ఆశాజనకంగా వచ్చాయని కానీ మద్దతు ధర లేక మార్కెట్ విలువ తక్కువగా ఉన్నందున జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులను ఏవో కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తణాధికారులు సుధారాణి, అంజిత్‌కుమార్‌రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది మహేంద్ర, స్వర్ణలత, రేణుక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన ఎజిపిని కలిసిన చాగలమర్రి టిడిపి నేతలు

**చాగలమర్రి, మార్చి 19. ప్రభాతవార్త**

ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతన ఎజిపిగా నియామకమైన కమతం బాలగురెడ్డిని చాగలమర్రి తెలుగుదేశం నేతలు నంద్యాల జిల్లా బిసిసెల్ స్పోక్ పర్సన్ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆళ్లగడ్డ సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఎజిపిగా శిరువెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన న్యాయవాది కమతంబాలగురెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈయన గత20సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్నారు. ఎజిపిగా ఈయన నిమాయకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సల్లానాగరాజు, టిఎస్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తినరసింహులు తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమతంబాలగురెడ్డి మాట్లాడుతూ నాపై అపారనమ్మక ముంచి నా నియమాకానికి సహకరించిన ఆళ్లగడ్డ ఎంఎల్ ఏ భూమాఅఖిలప్రియ, తెలుగుదేశం సీనియర్ నేత భార్గవరామ్, యువనేత భూమాజగత్‌విఖ్యాతరెడ్డిలకు ఎపిజి బాలగురెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు బషీర్, టిడిపి ఆళ్లగడ్డ ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు కసినేనినిఓబులేసు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీజినల్ హాస్టల్‌లో జరుగుతున్న అవినీతిపై విచారణ చేయాలి

**పత్తికొండ,మార్చి 19,ప్రభాతవార్త:** సీజినల్ హాస్టల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి సంభంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అనందాచారి, తాలుకా అధ్యక్షుడు జయరాముడు డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో అనేక కుటుంబాలు వలసలూ వెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వారి పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతాయనే ఉద్దేశ్యంతో మంత్రాలయం,కోడుమూరు, ఆదోని,ఆలూరు,పత్తికొండ, ప్రాంతాల్లో విద్యార్థులకు స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో సీజినల్ హాస్టళ్ళను ఏర్పాటు చేసిందన్నారు. వాటిని ఆసరాగా తీసుకొని విద్యార్థులకు భోజన వసతులు ఏర్పాటు చేయకుండా తప్పుడు హాజర్లు వేసుకొని వేలకు వేలు నిధులు దోచుకుంటున్నారని దీనిపై విచారించి అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**నందికొట్కూర,మార్చి 19,ప్రభాతవార్త:** రైతు పండిస్తున్న అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని సిపిఎం బృందం టమోటా పంటలను పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎకరాకు రూ.60వేలు పెట్టుబడి పెట్టి టమోటా పంట వేశారని, నేడు టమోటా బాక్స్ రూ.80నుండి100ల ధర పలుకతుందని, కూలీలకే సరిపోవడంలేదని రైతులు పంటను పోలాలలోనే వదిలి వేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న రైతుల బతుకుల్లో మార్పు రావడంలేదని వారు ఆరోపించారు. మొక్కజోన్న, కంది, శెనగలు,వరి,మినుములు,మిరప,ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలేదని కావున ప్రభుత్వమే మద్దతు ధర ఏర్పాటు చేసి అన్ని పంటలను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాలకృష్ణ, ఉస్మాన్‌బాష,బాబు,మధునాయుడు, రామకృష్ణగౌడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్

**ఆలూరు,మార్చి 19,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసిందని నియోజకవర్గం తెదేపా యువ నాయకుడు మల్లేష్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సి.ఎం.చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు తమ సమస్యలను వినతి పత్రం రూపంలో ఇవ్వ వచ్చునని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు. ప్రజలు వివిధ మండలాల నుండి గ్రామాల నుండి వచ్చి విరివిగా పాల్గొని యువనాయకునికి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బివిజి టీం సభ్యులు నరసప్ప, సూరి, వన్నూరు వలి,రాము పాల్గొన్నారు.

## పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన

**చాగలమర్రి, మార్చి 19, ప్రభాతవార్త**

పంటల సస్యరక్షణపై మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. మండలంలోని గొడిగనూరు, వనిపెంట గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనేతాజీ మాట్లాడుతూ మొక్కజొన్న, సజ్జ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు. రాబోవు వేసవికాలం దృష్ట్యా లోదుక్కులు చేసుకోవడం మంచిదన్నారు. తద్వారా భూమిలో ఉండే పురుగులు, తెగుళ్ల అవశేషాలు ఎండవేడిమికి నశించి పోతాయన్నారు. రైతువిశిష్టసంఖ్య ప్రాధాన్యతను వివరించి ప్రతి రైతు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పంటనమోదు నందు ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత రైతుసేవా కేంద్రం నందు సరిచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసిబ్బంది, రైతులు, తదిఇతరులు పాల్గొన్నారు.

## కళ్యాణమహోత్సవానికి బీసీ రాజారెడ్డికి ఆహ్వానం

**బనగానపల్లె రూరల్, మార్చి 19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పసుపుల గ్రామంలో ఏప్రిల్ 7న నిర్వహించనున్న శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవానికి బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి ఆహ్వానించారు. ఈమేరకు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని పసుపుల గ్రామంలో ఏప్రిల్ 6 నుండి 10వ తేది వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా గ్రామానికిచెందిన టిడిపి నాయకులు బాల నాయుడు, షేక్షావలి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు బుధవారం బీసీ రాజారెడ్డిని ఆయన కార్యాలయంలో మార్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవంలోపాల్గొనాలని వారు కోరారు.

## హిందీపరీక్షకు 11మంది విద్యార్థుల డుమ్మా

**-ఎంఇఓ వీరరాఘవయ్య**

**రుద్రవరం, మార్చి 19, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని కన్యకాపరమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, నరసాపురం సెయింట్ మార్తోమా పాఠశాలలో బుధవారం నిర్వహించిన పదవ తరగతి హిందీపరీక్షలకు 11మంది విద్యార్థులు డుమ్మాకొట్టారని ఎంఇఓ వీరరాఘవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుపరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి విద్యార్థులకు మౌలికవసతులకు ఇబ్బందిలేకుండ జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్షల నిర్వహణ అధికారులకు తెలియజేశామన్నారు. పరీక్షా సమయానికంటె ముందే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్లవారి సరిచూసుకుని పరీక్షా గదుల్లోకి చేరుకున్నారన్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి విద్యార్థులను అనుమతించారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండ రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ ఆదేశాలమేరకు ఎఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, సచివాలయ మహిళా పోలీసు సిబ్బంది పటిష్టమైన పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు. మండలంలో ఏర్పాటుచేసిన రెండుపరీక్షా కేంద్రాల్లో 396 మబంది విద్యార్థులకు గాను 22పరీక్షగదులను ఏర్పాటుచేశారు. 396 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 385 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ముగ్గురు, నరసాపురం సెయింట్ మార్తోమా పాఠశాలల ఓ 8మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు

## కెజిబివిలో 6 తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ధరఖాస్తుచేసుకోండి

**పాములపాడు (రూరల్) మార్చి19, ప్రభాతవార్త:** పాములపాడు కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 సంవత్సరానికి 6వ తరగతి, మొదటి సంవత్సరం ఇంటర్‌కు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ 6, ఇంటర్ మొదటి సంవత్సరం 7, 8, 9,10 తరగతులకు, మరియు ఇంటర్ సెకండియర్‌లో ఖాళీగా ఉన్న సీట్లకు కూడ అన్‌లైన్‌లో ఈనెల 22 నుండి ఏప్రిల్ 11వ తేది వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనాధ బాలికలు, బడి బయట ఉన్న పిల్లలు, డ్రాప్ అవుట్ (బడి మానేసినవారు), పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బిపిఎల్‌కు దిగువనున్న బాలికలు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వారి ఫోన్ నంబర్లకు మెసేజ్ పంపడం జరుగుతుందన్నారు. అలాగే పాఠశాలలో నోటిఫికేషన్ బోర్డులో వారి పేర్లను ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఏదైనా సందేహాలుంటే పాఠశాల యందు సంప్రదించాలని తెలిపారు.

## ప్రశాంతవాతావరణంలో పదిపరీక్షలు

**చాగలమర్రి, మార్చి 19, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చాగలమర్రిలోని మూడుకేంద్రాలలో పదవతరగతి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని డిస్ట్రిక్ ఫ్లయింగ్ స్క్వాడ్, దొర్నిపాడు ఎంఇ ఓ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల, బాలికల ఉన్నతపాఠశాల, సెయింట్ ఆన్స్ పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రిలోని మూడు కేంద్రాలలో 757మంది విద్యార్థులకు గాను 743 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఎక్కడ కాఫీయింగ్‌కు తావులేకుండ పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఆయన వెంట ఎంఇఓ అనురాధ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాలను పరిరక్షించుకుందాం

**-భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి**

**-పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌షాహీద్**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధులు, యువతకు స్ఫూర్తి ప్రదాతలు భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌షాహిద్ పిలుపునిచ్చారు. నంద్యాలలో బుధవారం జాతీయకార్యవర్గం పిలుపులో భాగంగా భగత్‌సింగ్, సుఖదేవ్‌ల వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షేక్‌షాహిద్ మాట్లాడుతూ ఇందులో భాగంగా వర్ధంతిసభలు, సదస్సులు, కాగడల ప్రదర్శనలు, కొవ్వొత్తుల ర్యాలీతో పాటు నిర్వహిస్తున్న తదితర విన్నూత కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. మార్చి 23న దేశ సా్వతంత్ర్యం కోసం చిన్నవయస్కులు, నూనూగుమీసాల వారు పొగబాంబులతో బ్రిటిష్ పార్లమెంటును భయపెట్టిన ధీరులు, ఉరికొయ్యను ముద్దాడిన వీరులు అయిన భగత్‌సింగ్, సుఖదేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలో పలుచోట్ల వారి ఆశయసాధనకు కృషి చేస్తామని ప్రతినపూని సభలు, నాటికలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. యువత కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రస్థాయిలో సామాజిక అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వ విద్యాలయాలు ఉండాలని సూచించారు. ప్రైవేటు యూనివర్శిటీలు విద్యను వ్యాపారమయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ యూవనివర్శిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సరిపడ నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు కిరణ్, బాలాజీ, హరి, వంశీ, వినయ్, జీలాని, బాలక్రిష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీచేసిన డిప్యూటి డిఈఓ

**వెలుగోడు, మార్చి 19, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని నంద్యాల జిల్లా ఉప విద్యాశాఖాధికారి డిటి శంకర్ ప్రసాద్ బుధవారం అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో పరీక్షకు 205 మంది పరీక్ష రాయాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయి 203 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. పరీక్ష కేంద్రం ప్రశాంతవాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఎండతీవ్రతను బట్టి నీడ సదుపాయంతో పాటు వైద్యసేవలను పరీక్ష కేంద్ర చీఫ్ సత్యనారాయణ హెడ్గే, డిపార్టుమెంటు అఫీసరు వెంకటసబ్బుయ్యలు విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. విద్యార్థులు పరీక్షను ప్రశాంతంగా రాస్తున్నారన్నారు. ఈయన వెంట మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ ఉన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సిట్టింగ్ స్క్వాడ్

**హాలహర్వి, మార్చి19, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన హాలహర్విలో బుధవారం సిట్టింగ్ స్క్వాడ్ వెంకటరమణ పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కాపీలు రాస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పరీక్షా ప్రశ్నా పత్రాలు తదితర రికార్డులను పరిశీలించారు. 441 మంది విద్యార్థులకుగానూ ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, వైద్య తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

## పోక్స్ చట్టం గురించి విద్యార్థినీలకు అవగాహణ ఉండాలి

**కోవెలకుంట్ల, మార్చి 19,ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేషపెట్టిన పోక్స్ చట్టంపైప్రతి విద్యార్థినీకి అవగాహణ కలిగి ఉండాలని బార్ అసోషియేషన్ అధ్యక్షులు డి.శ్రీనివాసులు చెప్పారు. హైకోర్టు అదేశాల మేరకు బుదవారము స్థానిక సనా డిగ్రీ కాలేజిలో పోక్స్ చట్టాలపై విద్యార్థినీలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి ఓబులేసు, జయింట్ సెక్రటరీ దారా.శేఖరు, కోశాదికారి నాగశేషు, సీనియర్ లాయర్లు జియల్ నరసింహులుసుదాకరు, రామాంజనేయులు తదితరలు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన తహశీల్దార్, ఎస్ఐ

**పాములపాడు (రూరల్), మార్చి 19, ప్రభాతవార్త:** పాములపాడు మండల కేంద్రంలో జడ్పీహెచ్ హైస్కూల్, ఏపీ మోడల్‌సూ ్కల్‌లలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పాములపాడు తహశీల్దార్ సుభద్రమ

# నారాలోకేష్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన మీ సేవ ఆపరేటర్లు

**- చంద్రబాబు, నారాలోకేష్, పవన్‌కళ్యాణ్, ఫరూక్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**
రాష్ట్ర అసెంబ్లీలో ఐటి, విద్యాశాఖమంత్రి నారాలోకేష్ మంగళవారం మీసేవ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందే సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. దీంతో నంద్యాల మీసేవ ఆపరేటర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రులు నారాలోకేష్, ఎన్ఎండి.ఫరూక్ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ ముందుగా మీసేవ ఆపరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం మీసేవ ఆపరేటర్లకకు ఉన్న సర్వీసులను తొలగించడంతో వారు నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. నారాలోకేష్‌కు యువగళం పాదయాత్రలో నంద్యాలలో మీసేవ ఆపరేటర్లు వినతిపత్రం అందించారన్నారు. స్పందించిన నారాలోకేష్ అధికారం చేపట్టిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్దినెలలకే మీసేవ ఆపరేటర్ల సేవలను పునరుద్ధరిస్తున్నట్లు నారాలోకేష్ ప్రకటించారన్నారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా ఎన్ఎండి.పిరోజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు ఎం.రామ సుబ్బయ్య, జెవిఎస్.కృష్ణమోహన్, మీసేవబాష, చంద్రశేఖర్, మనోహర్, షబ్బీర్, మీసేవవిజయ్, జగన్‌మోహన్‌రెడ్డి, మహమ్మద్‌షఫీ, మహబుబ్ బాష, మునాఫ్, సుధాకర్, భరత్, 12వ వార్డు కౌన్సిలర్ కందే శ్యాంసుందర్‌లాల్, గోస్పాడు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ హాస్టల్ లో అవినీతిపై విచారణ చేపట్టాలి.

**ఆదోని మార్చి19 ప్రభాతవార్త :**

సీజనల్ హాస్టల్ లో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నవ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో అనేక కుటుంబాలు వలసలూ వెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వారి పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతాయనే ఉద్దేశముతో మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ , మంత్రాలయం కోడుమూరు,ప్రాంతాలలో విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల తో సీజనల్ హాస్టల్ లు ఏర్పాటు చేస్తే వాటిని ఆసరాగా తీసుకుని విద్యార్థులకు భోజన వసతులు ఏర్పాటు చేయకుండా తప్పుడు హాజర్లు వేసుకొని వేలకు వేలు నిధులు దోసుకుంటున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సింది పోయి విద్యార్థులు లేదనే సాకుతో జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో సీజనల్ హాస్టల్లో విద్యార్థులు లేదని సాకుతో మూసివేయడం దుర్మార్గమన్నారు. హాస్టల్కు రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకు రాష్ట్ర ప్రభుత్వం మెయింటెనెన్స్ కోసం నిధులు పంపుతుంటే హాస్టల్ నిర్వహణ తూతూమంత్రంగానే ఉందని, 20 నుంచి 30 మంది విద్యార్థులను ఉదయం నుంచి సాయంత్రం 7 గంటలవరకు అక్కడ కూర్చోబెడుతూ అన్నం, సాంబార్ పెట్టి ఇంటికి పంపుతున్నారని తెలిపారు. కౌతాళంలో ఉన్న హాస్టల్లో విద్యార్థులను మధ్యాహ్నం ఇంటికి పంపించి మళ్లీ సాయంత్రానికి పిలుచుకొస్తున్నామని అక్కడ ఉన్న టూటర్ చెప్పారని అన్నారు జిల్లాలో పేరుకు మాత్రమే సీజనల్ హాస్టళ్లు ఉన్నాయన్నారు. వాటిని ఉపయోగించుకొని నిర్వాహకులు డబ్బులు సంపాదించుకుంటున్నారని విమర్శించారు. కలెక్టర్ స్పందించి అన్ని సీజనల్ హాస్టళ్లను సందర్శించాలని డిమాండ్ చేశారు.

## ఎస్‌సి వర్గీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పట్ల హర్షం

**పెద్దకడుబూరు,మార్చి 19,ప్రభాతవార్త**

రాష్ట్రాల్లో ఎస్‌సి వర్గీకరణ చేపట్టే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే కల్పిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మంత్రి వర్గం ఆమోదం తెలపడంపై ఎమ్మార్పీఎస్ మండల నాయకులు యువరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 30సం॥ల నుంచి మందాకృష్ణ మాదిగ ఎస్‌సిలో ఉన్నటువంటి 59 ఉపకులాలను ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాలని కోరడం అభినందనీయమన్నారు. ఎస్‌సి వర్గీకరణకు కృషి చేసిన ప్రధాని మోడీ,సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లకు మాదిగలు రుణపడి ఉంటారన్నారు. ఎస్‌సి వర్గీకరణ ద్వారే అందరికి న్యాయం జరుగుతుందన్నారు.

## కోసిగి ఎస్ఐగా హనుమంతరెడ్డి నియామకం..

**కోసిగి, మార్చి 19, ప్రభాతవార్త**

కోసిగి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా హనుమంతరెడ్డిని జిల్లా ఎస్పీ నియమించడంతో బుధవారం ఆయన పదవీబాధ్యతలను స్వీకరించారు.. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన చంద్రమోహన్ కర్నూలు త్రీటౌన్ స్టేషన్‌కు బదిలీ కావడంతో కర్నూలు ఎస్పీ కార్యాలయంలో విఆర్‌లో ఉన్న ఎస్ఐ హనుమంతరెడ్డి బదిలిపై కోసిగికి రావడం జరిగింది..ఈ మేరకు హనుమంతరెడ్డి స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించగా, సిబ్బంది ఆయనకు సాదరంగా గౌరవ వందనంతో ఆహ్వానం పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలంలో శాంతి, భద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ శక్తి వంచన లేకుండా ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు.

## గిరిజనులకు సాగుభూములు ఇవ్వాలి

**- సిపిఎం డిమాండ్**

**రుద్రవరం, మార్చి 19, ప్రభాతవార్త :**
రుద్రవరం మండలంలోని కొత్తూరు చెంచుగూడెంలో నివసిస్తున్న చెంచులకు, హరినగరం, ఆలమూరు ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులందరికీ సాగుకు అనుకూలమైన ప్రభుత్వ బంజరు, ఫారెస్టు భూములు ఇవ్వాలని సిపిఎం నాయకులు బుధవారం ప్రభుత్వాన్ని డిమాండుచేశారు. ఐటిడిఏ ద్వారా చెంచులకు ప్రభుత్వం కొనుగోలు చేసి వ్యవసాయ సాగు భూములు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలనిఇ సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.రామచంద్రుడు, గిరిజనగూడెం సిపిఎం నాయకులు సొరంహనుమంతు, పి. అజయ్‌లు ప్రభుత్వాన్ని కోరారు. సుమారు 30 సంవత్సరాల నుంచి కొత్తూరు చెంచుగూడెంలో 60చెంచు కుటుంబాలు నివసిస్తుంటే కేవలం 30 కుటుంబాలకు మాత్రమే 30 ఎకరాల సాగుభూమిని 25సంవత్సరాల క్రితం ఇచ్చారనా న్నారు. ఈ భూముల్లో నీటిసౌకర్యం లేకపోవడంతో వర్షంకోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని భూముల్లో బోర్లు వేయించాలన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబాలన్నింటికి భూమిని ఇవ్వాలన్నారు. రేషన్‌కార్డులేక ఇబ్బంది పడుతున్న వారికి రేషన్‌కార్డులు ఇవ్వాలని వారు కోరారు. ఇళ్లస్థలాల మంజూరుతో పాటు అర్హులైన వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు ముందు గిరిజనులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## సైంటిఫిక్ ఆప్టిట్యూట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల క్రాంతినగర్‌లోని శాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్(కెఎస్ఎటి) లో రాష్ట్రవ్యాప్తంగా ప్రథమస్థానాల్లో నిలిచారు. 9వ తరగతి విద్యార్థి డి.పవన్‌కుమార్ రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు, 6వతరగతి విద్యార్థి ఎన్.కార్తీక్ 2వ ర్యాంకు సాధించారు. విద్యార్థుల విశేష విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల చైర్మన్ సుధాకర్ బుధవారం విద్యార్థులను అభినందిస్తూ మెమెంటోలు, మెడల్స్, ప్రతివిద్యార్థికి రూ.2,000 నగదు ప్రదానం చేశారు. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల ఈ విజయానికి ఐఐటి ఫ్యాకల్టీ అందించిన మార్గదర్శకత ముఖ్య భూమిక పోషించిందన్నారు. టీచర్ల కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఘనత విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుందనా న్నారు. భవిష్యత్తులో ఇలాంటి విజయం మరింత మంది విద్యార్థులు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**హోళగుంద మార్చి 19, ప్రభాతవార్త :**
ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు జరిగినట్లు సూపర్డెంట్ చీఫ్ మల్లికార్జున్ గౌడ్ హుస్సేన్ సాబ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రోజు జరిగిన సెకండ్ లాంగ్వేజ్ హిందీ, తెలుగు పరీక్షలు జరిగాయని తెలిపారు.మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాలలో 551 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా 540 మంది విద్యార్థులు హాజరయ్యారని 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

## ఎవరి భూమిని కబ్జా చేయలేదు..!

**- భూమికి సంబంధించిన అన్ని ఆధారాలతోనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం**
**- వైసిపిపై బురదజల్లేందుకే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారు**

**పెద్దకడుబూరు,మార్చి 19,ప్రభాతవార్త**

పెద్దకడుబూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 164ఎ/5,సర్వేనెంబర్ 165లో ఉన్న ఎవరి భూమిని తాను కబ్జా చేయలేదని ఆ భూమికి సంబంధించిన అన్ని ఆధారాలతోనే తన భార్యపై రీభూసర్వేలో ఆన్‌లైన్ చేయించుకుని తన కుమారుడి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని పెద్దకడుబూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జె ముక్కరన్న తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ప్రెస్‌క్లబ్ నందు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సదరు భూమిని తన తండ్రి అయిన హనుమన్న 1946 జూలై 6వ తేదీన సర్వేనెంబర్ 64లో 1ఎకరా,65లో 2ఎకరాల66సెంట్లు మొత్తం 3ఎకరాల66సెంట్ల భూమిని రూ.450లకు అప్పట్లో పెద్దలింగప్ప,భీమన్నల దగ్గర కొనుగోలు చేశారని తర్వాత మా నాన్న నా చిన్నవయసులోనే చనిపోయాడన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన రీ భూసర్వే సమయంలో నా సొంత పొలంకు సంబంధించిన పత్రాలు వెతుకుతుండగా మా నాన్న కొన్నటువంటి 165,164సర్వేనెంబర్లకు సంబంధించిన భూమికి చెందిన అగ్రిమెంట్ మరియు ఆ పొలానికి కట్టిన గుత్త రశీదులు దొరికాయని వాటిని తీసుకుని రీసర్వే సమయంలో తహశీల్దార్ కార్యాలయం నందు చూపించగా సర్వేయర్ ఫీల్డ్‌కు వచ్చి ఎంక్వైరీ చేస్తే అది మా భూమి అని తెలిసిందని ఇంతకుముందు ఎవ్వరు ఆ భూమిలో సాగులో లేరన్నారు. నేను చూపించిన ఆధారాల ప్రకారమే తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. వైసిపిపై బురద జల్లేందుకే కొంతమంది నాయకులు తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారి భాగోతం కూడా త్వరలోనే బయట పెడతానని ముక్కరన్న తెలిపారు.

## ప్రతినెల హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 19, ప్రభాతవార్తః**

ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలు మరియు ఇతర ఆరోగ్యసేవల వివరాలు ప్రతినెల 3వ తేదిన హెచ్ఎంఐఎస్ పోర్టల్ మరియు సిఆర్ఎస్ పోర్టల్ నందు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని తెలిపారు. దీని కొరకు ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో ఒకరికి బాద్యత అప్పగించి క్రమం తప్పక అప్లోడ్ చేయించాలని తెలిపారు. సీజరిన్ కాన్పులు ఎక్కువగా జరిగే అసుపత్రులను ప్రొగ్రామ్ అధికారులచే అడిట్ నిర్వహించే తగుచర్యలు తీసుకోబడునని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి తెలిఎపారు.

## నందిపాడు గ్రామంలో 15 బాటిళ్లు స్వాధీనం

**కొలిమిగుండ్ల, మార్చి 19, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన మజ్జిగ శివనారాయణ అనే వ్యక్తి అక్రమ మద్యం అమ్ముతుండగా కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు తెలిపారు.

## గ్రామ పంచాయితీలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త పడాలి

**కల్లూరు, మార్చి 19, ప్రభాతవార్తః** కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో కల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ సెట్కూర్ సిఈఓ వేణుగోపాల్ అధ్యక్షతన ఎంపీడీఓ నాగశేషాచల రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యదర్శుల, సచివాల సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ప్రధానంగా రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి దృష్టిలోవుంచుకొని జిఎస్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ మరియు తాగునీటిపై చర్చించారు. ఈసందర ్భంగా పంచాయితీ కార్యదర్శులకు సచివాలయసిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఓ (పిఆర్ అండ్ ఆర్‌డి) నగేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హౌసింగ్ ఏఈ, కల్లూరు మండల పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- విద్యుత్‌పనులు చేస్తుండగా విద్యుత్ సరఫరా**
**- ఒకరికి తీవ్రగాయాలు, మరొకరికి స్వల్పగాయాలు**

**రుద్రవరం, మార్చి 19, ప్రభాతవార్త :**
మండలంలోని కోటకొండ గ్రామసమీపంలో విద్యుత్ పనులు చేస్తున్న ప్రైవేటు వ్యక్తి మాధవ విద్యుదాఘాతానికి గురికావడంతో తీవ్రగాయాలకు గురయ్యారు. రాజు అనే వ్యక్తి స్వల్ప గాయాలకు గురయ్యారు. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామసమీపంలో ఉన్న పంటపొలాల్లో విద్యుత్ స్థంభాలపై మాధవ, రాజులు పనులు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి విద్యుత్‌సరఫరా కాకుండ లైన్‌మెన్ మల్లయ్య యల్లావత్తుల విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఎల్‌సి తీసుకుని ఇద్దరు వ్యక్తులకు చెప్పి పనులు చేయిస్తున్నారు. అయితే ఎల్‌సి రిటర్న్ చేయముందే సరఫరా కావడంతో పనులు చేస్తున్న ఇద్దరు వ్యక్తులు విద్యుదాఘాతానికి గురై క్రిందపడ్డారు. ఈ ప్రమాదంలో మాధవకు తీవ్రగాయాలు కాగా రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంబంధిత లైన్‌మెన్ అందుబాటులో లేకుండ ఇతర ప్రాంతాల నుంచి ఫోన్‌ద్వారా ఎల్‌సి తీసుకుని విద్యుత్ పనులు చేయించడం నిబంధనలకు విరుద్ధమని, ప్రైవేటు వ్యక్తులతో విద్యుత్ పనులు చేయించి వారి ప్రాణాలుపోవడానికి కారణమవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హరినగరం, ఆలమూరు, చిత్రేనిపల్లె గ్రామాల్లో విద్యుత్ పనులు చేస్తూ ప్రైవేటు వ్యక్తులు మృత్యువాతపడ్డారు. ఆ ఘటనలు మరువకముందే కోటకొండ గ్రామంలో మంగళవారం విద్యుత్ పనులు చేస్తూ ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తూ వారి మరణాలకు కారణం అవుతున్న లైన్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**మంత్రాలయం,మార్చి 19,ప్రభాతవార్త:** వేసవికాలం ప్రారంభమైనందున మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డి ఆంజిబాబు అన్నారు.బుధవారం మండల పరిధిలోని మాధవరం,చెట్నహళ్ళి,మంత్రాలయం గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరి ంచాలంటూ ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పక్కలోనే తుంగభద్రనది ప్రవహిస్తున్నా గ్రామాల్లో నేటికీ తాగునీటి ఎద్దడి ఉండడం చాలా దారుణమన్నారు.మాధవరం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు.ఇంటి స్థలాల సమస్య కూడా ఉన్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు రూ.1500 మంజూరు చేయాలన్నారు.ఉచితబస్సు కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 24న అనగా సోమవారం మండల కార్యాలయాలవద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిక్కన్న,జయరాజు మండల నాయకులు గిడ్డయ్య మారెప్ప,గిడ్డయ్య సురేష్,దైమన్న ఇజ్రాయేలు,శ్రీనివాసులు,ప్రాణేష్,లక్ష్మణ్ణ,ఆంధ్రయ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీలలో చేర్చితే జీవితాంతం రుణపడి ఉంటాం

**ఆదోని రూరల్ మార్చి19 ప్రభాతవార్త :**
వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చేందుకు సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వినతిపత్రం ఇచ్చారని, ఇది శుభపరిణామమని ఏపీ వాల్మీకి బోయ సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షుడు వీరేశ్ పేర్కొన్నారు. బుధవారం ఆదోనిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్న సందర్భంలో తమ సామాజి కవర్గానికి మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమను ఎస్టీలో చేర్చితే జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## డాణపురం క్రాస్ నుండి హోలగుంద వరకు గుంతల మయమైన రోడ్డును బాగు చేయాలి

**ఆదోని రూరల్ మార్చి 19 ప్రభాతవార్త.**
ఆదోని మండలం డాణపురం క్రాస్ దగ్గర నుండి హోళగుండ వరకు గుంతలమైన ఆర్ అండ్ బి రోడ్డును బాగు చేయాలని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రోడ్డును పరిశీలించి మాట్లాడారు. ఈ రోడ్డు పాడైపోయే ఐదు సంవత్సరాలు కావస్తున్న గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని తక్షణమే రోడ్డును బాగు చేయాలని వారి డిమాండ్ చేశారు. సంక్రాంతి లోగా అన్ని రోడ్లు బాగు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఈ రోడ్డుకు మాత్రం నిధులు కేటాయించారా లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటేనే నరకానికి వెళ్ళినట్లు ప్రజలు భావిస్తున్నారు. ఈ రోడ్డు విషయం స్థానిక ఎమ్మెల్యే కి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ సమస్యపై గతంలో ఎన్నిసార్లు ఆందోళన చేసిన ప్రభుత్వానికి పట్టలేదని ఇప్పటికైనా కుటుంబ ప్రభుత్వం చరువు తీసుకొని తక్షణమే రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి. రామాంజనేయులు, ఎం. ఉచ్చిరప్ప , పార్టీ సభ్యులు ఆంజనేయ, చక్రవర్తి, డివైఎఫ్ఐ నాయకులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల సహాయ సహకార కేంద్రం ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

**కర్నూలు హాస్పిటల్ మార్చి 19 ప్రభాతవార్త:**
జిల్లా వైద్య సేవల సహాయ సహకార కార్యాలయం ద్వారా సి హెచ్ సి,ఏరియా ఆసుపత్రుల్లో వివిధ విభాగాలలో ఖాళీ గా థియేటర్ అసిస్టెంట్ 4 , పోస్టుమార్టం అసిస్టెంట్ 4, ల్యాబ్ టెక్నీషియన్ 1, డ్యూటీ అటెండర్స్ 10 పోస్టులకు సంబంధించి గత ఐదు రోజులుగా అభ్యర్థుల నుండి దరఖాస్తులను తనిఖీలు చేసి తీసుకుంటున్నారు బుధవారం చివరి రోజుతో థియేటర్ అసిస్టెంట్కు 170 అప్లికేషన్లు ,ల్యాబ్ టెక్నీషియన్ కు 49,జనరల్ డ్యూటీ అటెండర్స్కు 446 ,పోస్టుమార్టం అసిస్టెంట్ పోస్టుకు 79 ,అప్లికేషన్లు వచ్చాయి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు నెక్స్ట్ గ్రీవెన్స్ లో త్వరలో తెలుపుతామని అధికారులు తెలియజేశారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఐటి శాఖ మంత్రి

**హుళగుంద మార్చి 19, ప్రభాతవార్త** : జె మీసేవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీసేవ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ 74 /2012 వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మీసేవ ఆపరేటర్లందరికి చల్లని శుభవార్త వినిపించినటువంటి ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ మీసేవ కుటుంబ సభ్యులందరి తరఫున అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని మీసేవ బకాడి వీరేష్ ఎరి స్వామి నాగేంద్ర మాట్లాడుతూ ఎంతో కాలంగా మన యూనియన్ సభ్యులు అందరూ కూడా మన మీసే కుటుంబాల అందరికీ మంచి జరగాలని మంచి జరుగుతుందని నమ్మకంతో ఇన్ని రోజులుగా శ్రమించి ఈరోజు అసెంబ్లీలో లోకేష్ వారి మాటల్లో మీ సేవకిమంచి రోజులు వస్తాయని మరియు ఐటి డిపార్ట్మెంట్లలో మనల్ని మేర్జ్ చేస్తామని స్వయంగా నారా లోకేష్ చెప్పడం జరిగిందన్నారు మీసేవ కుటుంబాలు అందరికీ తరపున ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## క్రికెట్ సంబరాల్లో కంటిచూపు కోల్పోయిన మాబాష కుటుంబానికి న్యాయం చేస్తాం

**- నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణంలో క్రికెట్ సంబరాల్లో కంటిచూపును కోల్పోయిన మాబాషా కుటుంబానికి న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ఎండి.ఫిరోజ్ అన్నారు. నంద్యాల పట్టణంలో ఈనెల 9న చాంపియన్స్ ట్రోఫిలో భారతజట్టు విజయం సాధించింది. ఈనేపథ్యంలో నంద్యాలలో క్రికెట్ సంబరాలు చేసుకుంటూ బాణాసంచా కాల్పగా దురదృష్టవశాత్తూ పండ్లవ్యాపారి మాబాషా కంటిచూపును కోల్పోయారు. వ్యాపారం ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్ పడగా స్కూటీపై ఆగగా బాణాసంచా కారణంగా కంటికి తీవ్రగాయమైంది. ఆసుపత్రికి తరలించగా వెంటనే వైద్యులు కంటిని తొలగించారు. ఈ విషాదకరమైన ఘటన సమాచారం తెలుసుకున్న ఎన్ఎండిఫిరోజ్ ఆసుపత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడి బాధిత కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటాని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు నిలబెట్టుకుంటూ న్యాయం జరిగేలా ఇరుపక్షాలతో మాట్లాడి బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందేలా కృషిచేశారు. అదనంగా ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ ఘటన దురదృష్టకరమని, కోల్పోయిన కంటిచూపును తిరిగి తీసుకురాలేమన్నారు. కుటుంబానికి తోడుగా ఉండేందుకు ఆర్థికసాయం అందేలా కృషిచేశామన్నారు. కంటివైద్యుల సూచనలమేరకు కంటిని అమర్చేలా కృషి చేస్తామని ఫిరోజ్ తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికంగా, మానసికంగా ధైర్యంగా ఉండేందుకు తోడుగా నిలిచిన ఎన్ఎండి.ఫిరోజ్‌కు బాధితుడు మాబాష బుధవారం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముష్టపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్యశిభిరం విజయవ

# అమృత్ భారత్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం

**- సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్**

**ఆదోనిలీగల్, మార్చి19, ప్రభాతవార్త;**

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఉన్న అమృత్ భారత్ స్టేషన్‌లలో రైల్వే ప్రయాణికుల నిమిత్తం నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని సికింద్రాబాద్‌కు చెందిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ పద్మజ, గుంతకల్ రైల్వే చంద్రశేఖర్‌గుప్తాలు అన్నారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆదోని రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. సికింద్రాబాద్ నుంచి అధికారులు జీఎం స్పెషల్ ట్రైన్‌లో ప్రయాణం చేస్తూ వాడి సమీపంలో ఉన్న సులహల్లి స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం అదే ట్రైన్‌లో ప్రయాణం చేస్తూ ఆదోని రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. అమృత్ భారత్‌లో భాగంగా పేరుగాంచిన ఆదోని రైల్వేస్టేషన్‌ను క్షుణంగా పరిశీలించి, త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైల్వే ప్రయాణికుల నిమిత్తం మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశలోనే దక్షిణ మధ్య రైల్వే పని చేస్తుందన్నారు. వివిధ రైల్వేస్టేషన్‌లలో ముఖ్యంగా అమృతభారతి రైల్వే స్టేషన్‌లుగా పేరుగాంచిన వాటిల్లో సత్వర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. రైల్వే ప్రయాణికులు రైల్వేకు మూల స్థంభాలన్న విషయాన్ని గుర్తు చేశారు. రైల్వేస్టేషన్‌లలో ఆయా సంబంధిత స్టేషన్ మేనేజర్‌లు కూడా ప్రయాణికుల సౌకర్యాలు తమ పరిధి స్టేషన్లలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని

సూచించారు. లేనిపక్షంలో సంబంధిత స్టేషన్ మేనేజర్‌లపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదోని రైల్వేస్టేషనలో కొన్ని కొన్ని సమస్యలు కొరకరాని కొయ్యలుగా మారినందున అసంతృప్తి వ్యక్తం చేసినట్లు రైల్వే ప్రయాణికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని రైల్వేస్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, బుకింగ్ సూపర్‌వైజర్, త్రిభువన్ రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామసభ, రెవెన్యూ సదస్సులో నమోదైన.. భూ సమస్యలకు స్వతర పరిష్కారం

**: జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య**

**ఆదోని మార్చి19 ప్రభాతవార్త;**

జిల్లాలో రీ సర్వే గ్రామ సభ, రెవెన్యూ సదస్సులలో నమోదైన భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య తెలిపారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , జిల్లా కార్యాలయం అధికారులు, ఎమ్మిగనూరు మరియు ఆదోని తహశీల్దార్లతో కలిసి రీ సర్వే జరిగిన గ్రామాలలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు రీ సర్వే జరిగిన గ్రామాలలో అధికంగా వచ్చిన ఫిర్యాదులకు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా రైతుల పట్టా భూములు ఇనాం భూములుగా నమోదవడం వల్ల ఎదురైన సమస్యలను క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు మండలం కడివెల్ల, కిందనతి, ఆదోని మండలంలో కుప్పగల్, దనవురం, నారాయణపురం గ్రామాలలో 303 మంది రైతుల

భూ సమస్యలను పరిష్కరించడం జరిగినదని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని తహశీల్దార్ శివరాముడు, ఎమ్మిగనూరు తహశీల్దార్ శేష ఫణి, జిల్లా కార్యాలయం అధికారులు వేణు గోపాల్ శర్మ, వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోవాముఖ్యమంత్రితో రాష్ట్ర మంత్రి బిసి.జనార్దనరెడ్డి భేటీ

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగనున్న 4వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ(ఎన్ఎస్ఎసి) సమావేశంలో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలికసదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం గోవా రాష్ట్రముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కర్నాటక పోర్టుల శాఖ మంత్రి ఎంఎస్.వైద్యతో రాష్ట్రమం త్రి బిసి.జనార్దనరెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఎపి, గోవా, కర్నాటక రాష్ట్రాల్లో పోర్టుల అభివృద్ధికి తీసుకున్నచర్యలపై వారు చర్చించారు. మంత్రితో పాటు పెట్టుబడులు, మౌలికసదుపాయాల కార్యదర్శి యువరాజ్, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,మారిటైం బోర్డు సిఇఓ ప్రవీణ్‌ఆదిత్య, తదితరులు పాల్గొన్నా ్నరు.

## రైతులను రాజకీయాలతో ముడిపెట్టవద్దు

**–భూమాజగత్‌విఖ్యాతరెడ్డి**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**

రాజకీయాలకు అతీతంగా చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని, రాజకీయాలతో రైతులకు ముడిపెట్టవద్దని ఆళ్లగడ్డ నియోజకవర్గ టిడిపి యువనేత భూమాజగత్‌విఖ్యాతరెడ్డి సూచించారు. బుధవారం కెసికాలువ 16వ లాకు నుంచి అయ్యలూరు మెట్టవరకు కెసికెనాల్‌ను పరిశీలించిన తర్వాత వెలుగోడు రిజర్వాయరుకు చేరుకుని అక్కడ నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భూమాజగత్ విఖ్యాతరెడ్డి మాట్లాడుతూ కెసికాలువకు నీరు తక్కువగా ఉన్నందువల్ల తెలుగుగంగ వెలుగోడు నుంచి నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో భూమాఅఖిలప్రియ మాట్ాడి ముచ్చుమర్రి నుంచి కెసికాలువకు నీరు వచ్చినట్లుగానే సంతజూటూరు తెలుగుగంగ కాలువ నుంచి 16వ లాకు వరకు కెసికెనాల్ నీరు ఇవ్వాలని అధికారులను కోరామన్నా ్నరు. కెసికాలువ 27వలాకు వరకు చివరి ఆయకట్టు దాకా నీరందిస్తామన్నారు. రైతులకోసం తాను కాలువ వెంట వచ్చానని, నీరు అందేలా చూస్తానని రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని జగత్‌విఖ్యాతరెడ్డి స్పష్టం చేశారు. ఆయన వెంట పలువురు రైతులు, రైతునాయకులు పాల్గొన్నారు.

## విచారణలో.. అవినీతి కనిపించ లేదు

**నంద్యాల,మార్చి 19,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్న సమగ్ర శిక్షణ సంస్థ కార్యాలయం మరమత్తులో లక్షలు గోల్‌మాల్‌పై వార్త కథనముపై విచారణ చేపట్టి కలెక్టరు నివేదిక సమర్పించాలమని ప్రాజెక్టు డైరెక్టరు ప్రేమనాడ్‌కుమారు చెప్పారు. బుదవారము అయన వార్తతో మాట్లాడుతూ సర్వశిక్షఅబియాన్ పాత కార్యాయంకు మరమత్తులు చేసినమాట వాస్తవమే అయిన కూడా అశాఖ ఉన్నతాదికారులు వాటికి సంబందించిన మెటీరియల్స్‌ను అక్కడి నుండే పంపారని ఇక్కడ కేవలము పర్యవేక్షణ మాత్రమే జరిగిందని చెప్పారు వాటికి సంబందించిన బిల్లు మొత్తం కలెక్టరు నివేదిక రూపములో సమర్పించామని అయన చెప్పారు.

## సబ్‌జైల్‌ను తనికీ చేసిన జడ్జి

**నందికొట్కూరు,మార్చి 19,ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కర్నూలు జడ్జి బి.లీలావెంకట శేషాద్రి పట్టణంలోని సబ్‌జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో జడ్జి ఖైదీల గదులను, వంటశాలను,పరిసరాలను పరిశీలించి ఖైదీలకు మెను ప్రకారం నాణ్యత కలిగిన ఆహారం ఇస్తున్నారా లేదా భోజన సదుపాయాలను, ఖైదీల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను,నిత్యావసర వస్తువుల వివరాల రాకార్డులను పరిశీలించారు. అనతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రిమాండ్‌లో ఉన్న ముద్దాయిలు ఎవరైన న్యాయవాదిని పెట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెడ్ మహమ్మద్‌రఫీ, డాక్టర్.ప్రవీణ్, న్యాయవాది అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా.. పెద్దమ్మ సుంకులమ్మ ఊరు దేవర

**ఆస్పరి,మార్చి 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తురవగల్లు గ్రామంలో వెలసిన శ్రీపెద్దమ్మ, సుంకులమ్మఅవ్వ దేవతల ఊరు దేవర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం తెల్లవారు జామున గ్రామ దేవతలకు ప్రజలు క్షిరాభిషేకాలు, కుంకుమార్చనలు, పుష్పార్చన పూజలు చేశారు. గ్రామ దేవతలకు కేశవరెడ్డి ఇంటి నుండి కుంభోత్సవాన్ని మేళాతాళాలతో ఊరేగింపుగా ఆలయాలకు వచ్చి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే పెద్దపోతును బలిదానం ఇచ్చారు. అనంతరం గ్రామంలోనిప్రతి ఇంటి నుండి కుంభోత్సవాలు

ఊరేగింపుగా వెళ్ళి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి అమ్మ చల్లగా చూడాలని వేడుకున్నారు. ఊరుదేవర మహోత్సవ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మేల్యే బూసినే విరుపాక్షి, వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, టిడిపి రాష్ట్ర నాయకులు వైకుంఠం ప్రసాద్, ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ తనయుడు యువనేత గిరి మల్లేష్‌గౌడ్ వేరువేరుగా పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా ఆయా పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. దేవర సంధర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సి.ఐ.మస్తాన్‌వలి ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ వెంకటేష్, సచివాలయ కన్వీనర్ రాజన్న, దస్తగిరి, దత్తాత్రేయరెడ్డి, నాగప్ప, ఓబులేషు, పాండు, మసాల ప్రకాష్, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## నా పొలం నాకు ఇప్పించండి సార్..

**– తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు ఆందోళన**

**– కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోని తహసీల్దార్**

**హాలహర్వి, మార్చి19, ప్రభాతవార్త;**

తన పొం తనకు ఇప్పించాలని గంగాధర్ అనే రైతు బుధవారం హాలహర్వి తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు గంగాధర్ విలేకరులతో మాట్లాడుతూ జె.హొసల్లి గ్రామంలో సర్వేనంబర్ 18/ఏ1, ఏబీలో తనకు ఒక ఎకరా భూమిని 1988లో ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ భూమి ఇచ్చిందన్నారు. అయితే కొంతమంది పెత్తందారులు తన భూమిని ఆక్రమించుకున్నారని ఆయన వాపోయారు. తన భూమిని తనకు ఇప్పించాలని కోరుతూ కర్నూలులో జరిగే ప్రజా సమస్యల పరిష్కారవేదికలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ కూడా ప్రభుత్వం ఇచ్చిన ల్యాండ్ సీలింగ్ భూమిని పట్టాదారు గంగాధర్ పేరు మీద ఆన్‌లైన్, వన్‌బీ, అడంగల్ నమోదు చేయాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారని రైతు తెలిపారు. అయితే అధికార పార్టీ నాయకులు తహసీల్దార్‌పై ఒత్తిడి చేసి ఆ భూమిని గంగాధర్ పేరుపై ఎక్కించవద్దని బెదిరింపులకు గురి చేస్తున్నారని రైతు గంగాధర్ విలేకరులకు తెలిపాడు. కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా తన భూమిని తనకు స్వాధీనం చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన భూమిని తనకు స్వాధీనం ఏయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తనకు న్యాయం జరిగేంతవరకు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తానని తెలిపాడు.

## వైభవంగా శ్రీపెద్దమ్మ తల్లి జాతర

**– టంగుటూరు శ్రీపెద్దమ్మ తల్లికి ప్రతే్యక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లె రూరల్, మార్చి 19, ప్రభాతవార్తః**

బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో శ్రీపెద్దమ్మతల్లి జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈమేరకు గ్రామ రైతు సంఘం ఆహ్వానం మేరకు శ్రీటంగుటూరు పెద్దమ్మ తల్లి జాతరకు రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరారెడ్డి శ్రీపెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు టంగుటూరు గ్రామంలో ప్రతియేటా పాల్గున మాసంలో నిర్వహించే శ్రీపెద్దమ్మ తల్లి జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే గ్రామ నడిబొడ్డున శ్రీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన పందిరిలో శ్రీపెద్దమ్మ తల్లి విగ్రహాన్ని కూర్చొబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో కులాలకతీతంగా అన్నికుటుంబాల వారు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడు లుచెలించుకొని శ్రీపెద్దమ్మ తల్లికి పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్యసేవకు.. ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా ఉండేటట్టు చూడాలి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 19, ప్రభాతవార్తః**

ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా జరిగేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్‌ఓడిలకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అదేశించారు. బుధవారం సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్‌ఓడిలతో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్యసేవ మరియు ఈ హాస్పిటల్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈహాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిచడం జరిగిందన్నారు. అనంతరం ప్రతి విభాగపు ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా ఉండి రెగ్యులర్‌గా ఓపి మరియు ఐపి డిశ్చార్జీ అన్ని డేటాలను ఈ హాస్పిటల్‌లో అప్లోడ్‌చేయడానిక హౌస్ సర్జీన్, పీజీలు మరియు నర్సింగ్ సిబ్బంది సేవలు వినియోగించుకునేలా చూసుకోవాలన్నారు. క్యాజువాలిటికి వచ్చే పెషెంట్లకు ఇమిడియట్‌గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకొని వారికి అయా విభాగాలకు షిఫ్ట్ అయ్యేవిధంగా చూసుకోవాలన్నారు. ఓపి విభాగాలలో సమయ పాలన పాటించాలని లేనియేడల వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమానికి డిప్యూటి సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, డా.సీరామయ్య, కెంఎసి వైస్ ప్రిన్సిపాల్ డా.రేణుకదేవి, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమన్యం, హెచ్‌ఓడిలు డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో రైతు ఖాతాలోని నగదును బదిలీ చేసుకున్న సైబర్‌నేరగాళ్లు

**– సైబర్ పోలీసులకు,వెల్దుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు..**

**వెల్దుర్తి,మార్చి19,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణానికి చెందిన రేమడూరు తిమ్మారెడ్డి కుమారుడు రేమడూరు రామిరెడ్డి అనే రైతు బ్యాంక్ ఖాతాను హ్యాక్ చేసి రూ.99వేల రుపాయల నగదును అతనికి తెలియకుండానే సైబర్ నేరగాళ్లు అమేజాన్ ఖాతాలోకి బదిలీ చేసుకున్న వైనం చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే తనకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతు రామిరెడ్డికి వెల్దుర్తి యూనియన్ బ్యాంక్‌లో 194810100062131 అను నెంబర్‌తో ఖాతా ఉంది.ఇతని ఫోన్‌నెంబర్‌కు వచ్చే ఓటిపిలను సైబర్ నేరగాళ్లు ఈనెల17న హ్యాక్ చేసి యూపిఐ నెంబర్507613032948కు ఆమెజాన్ పేలోకి నగదును బదిలీ చేసుకున్నారు.తన బ్యాంక్ ఖాతాలోని నగదు తను తీసుకోకున్నను బదిలీ కావడం గుర్తించిన ఆ రైతు బ్యాంక్‌కు వెళ్లి జరిగిన విషయం చెప్పి ఫిర్యాదు చేశాడు.బ్యాంక్ అధికారులు నగదు బదిలీ కాకుండా ఖాతాను లాక్ చేయించారు.అనంతరం సైబర్‌పోలీసులకు,వెల్దుర్తి పోలీసులకు ఆ రైతు రామిరెడ్డి ఫిర్యాదు చేశారు.నా అకౌంట్ నుంచి కట్ అయిన డబ్బులను రికవరీ చేసి నా అకౌంట్ నందు జయచేయించి నాకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ అనుమానస్పద లింకులను,కొత్త లింకులను ఓపెన్ చేయవద్దని ఇది సైబర్ నేరగాళ్ల పన్నాగం అయి ఉండవచ్చన్నారు.కొత్త నెంబర్లతో వచ్చే ఫోన్‌లను ఎత్తకూడదన్నారు.అలా కాదని చేస్తే మీకు బ్యాంక్ నుంచి వచ్చే ఓటిపిలను హ్యాక్ చేసి ఇలా నగదును దోచుకునే అవకాశం ఉందన్నారు.

# రైతులకు కెసి కెనాల్ నుండి నీళ్లు అందించేందుకు కృషి

**ఆళ్లగడ్డ, మార్చి 19, ప్రభాతవార్తః**

కెసి కెనాల్ నుండి రైతులకు సాగునీరు అందించేందుకు కృషిచేస్తున్నామని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన దొర్నిపాడు కెసీ కెనాల్ నుండి 16వ లాక్ వరకు రైతులతో పాటు తిరిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. 16వ లాక్ నుండి అయ్యలూరు మెట్టవద్ద గల కెసి కెనాల్‌ను చెక్‌చేశారు. అక్కడి నుండి వెలుగోడు రిజర్వాయర్ వెళ్లి అక్కడ నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిమాట్ాడుతూ రైతులకు కెసి కెనాల్‌కు నీరు తక్కువగా ఉన్నందు వద్ద తెలుగుగంగ నుండి నీరు ఇవ్వాలని, అలాగే వెలుగోడు నుండి రైతులకు నీరు ఇవ్వాలని తెలిపారు. అసెంబ్లీలో భూమా అఖీల మాట్లాడి ముచ్చుమర్రి నుండి కెసి కెనాల్‌కు నీరు

ఇవ్వాలని అడిగి ఎలా తెచ్చుకున్నామో అలాగే సంతజూటూరు తెలుగుగంగ కాల్వ నుండి 16వ లాక్ వరకు కెసి కెనాల్‌కు నీరు ఇవ్వాలని అధికారులను కోరారు. రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందాలని 27వ లాక్ వరకు నీరు అందించేలాగ మేం కృషిచేస్తామన్నారు. అలాగే రైతులకు రాజకీయంతో ముడివేయాల్సిన అవసరం లేదని పార్టీలకతీతంగా రైతులందరి కోసం మేం వచ్చామని మేం ప్రతిరైతుకు నీరు అందేలా చూస్తామని ఆయన హామి ఇచ్చారు.

## అసెంబ్లీలో విద్యార్థుల సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే

**– ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి**

**– బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు**

**ఆదోనిలీగల్, మార్చి19, ప్రభాతవార్త;**

ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, అసెంబ్లీలో విద్యార్థుల సమస్యలపై, ఆదోని నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై గళమెత్తి మాట్లాడడం సంతోషంగా ఉందని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఎమ్మెల్యే అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి విన్నవించాడన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో విద్యను వ్యాపారం చేస్తున్నారని, నిరుపేద తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యను అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఖర్చు చేసుకుని చదివించే స్థోమత పేద వారికి లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. అలాగే ఆదోని నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆదోని నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పాటుపడతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## గోరుమానిపల్లి యువకుడు రైలు కిందతలపెట్టి మృతి

**కొలిమిగుండ్ల, మార్చి 19, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్లమండల పరిధిలోని గోరుమానిపల్లె గ్రామానికి చెందిన శ్రీరాములు కుమారుడు మహేంద్ర (29) అనంతపురం జిల్లా యాడికి మండలం వద్ద రైలుకింద తలపెట్టి మృతిచెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– డిఎస్పీ రామాంజినాయక్**

**కొత్తపల్లె, మార్చి 19, ప్రభాతవార్తః** సైబర్‌నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డిలు సూచించారు. వారు బుధవారం మండల పరిధిలోకి గువ్వలకుంట్ల గ్రామంలో కొత్తపల్లె ఎస్ఐ ఎం కేశవ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏవరైనా ఓటిపి నంబర్లు అడిగితే ఇవ్వరాదన్నారు. మహిళలపై జరిగే నేరాలు బాల్య వివాహాల గురించి వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళల కోసం ప్రతే్యకంగా ఏర్పాటు చేసిన శక్తియాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పంట పొలాలకు మందు కొనేటప్పుడు తప్పనిసరిగా మాస్క్ వేసుకోవాలన్నారు. చాలమంది కొన్ని కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోరాదని తెలిపారు. ప్రతిఒక్క వాహనదారుడు హెల్మెంట్ ధరించి వాహనం నడపాలని ఎట్టిపరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన నిర్వహించారు. యువత ఎక్కువ సెల్‌ఫోన్ వాడకం వల్ల తప్పుదోవ నడుస్తున్నారన్నారు. ప్రజలందరు కలిసి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని వాటి ద్వారానే నేరాలను అరికట్టవచ్చన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. ఈకార్య క్రమంలో పోలీస్ సిబ ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## హుసేనాపురం జామియామసీదులో బైరెడ్డి ఇఫ్తార్‌విందు

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి**

ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలోని జామియామసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్‌విందులో మాజీ ఎంఎల్ఏ బైరెడ్డిరాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. పవిత్రమైన రంజాన్‌మాసంలో ముస్లింలు నెలరోజులు ఉపవాసదీక్షలు ఎంతో పుణ్యకారమని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ముస్లింనాయ కులు, జామియా మసీదు కమిటీ సభ్యులకు బైరెడ్డిరాజశేఖరరెడ్డి ముందస్తు రంజాన్‌శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్‌ఖాన్, హుసేన్‌మియ్యా, ట్రాక్టర్ మహమ్మద్, పి.ఉశేన్‌సాహెబ్, గౌండఅలిఫా, అక్బర్‌సాహెబ్, హుసేనాపురం టిడిపి నాయకులు జి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.